# దృక్పథాలు

**కోటూరు రాధాకృష్ణమూర్తి**

"వెయ్యి రూపాయలా ఎందుకండీ అంతడబ్బు?" అంది కనకదుర్గ నోట్లకట్ట లెక్కపెడుతూ..

మధుసూదనరావు భార్యకళ్ళల్లోకి పరిశీలనగా చూసి నవ్వాడు.

"రైలు చార్జీలకు రెండు వందలు. చిల్లర ఖర్చులకు మరో వంద మొత్తం మూడొందలు. మహా ఐతే మరో యాభై. అంతేగా"

"అబ్బ! గట్టిగా మాట్లాడకు అమ్మ వింటుంది" అన్నాడు మధుసూధనరావు విసుగ్గా.

"మొత్తం నాలుగొందలు చాలవటండీ? అత్తగారిదసలే భారీవెయ్యి వృధాగా డబ్బు దుబారా చేస్తుంది"

"ఇదిగో కనకం! వెళ్లేది యాత్రాభారం చేతినిండా డబ్బుంటే ఎందుకైనా మంచిది మా తల్లిదండ్రులు యిలాటి వేళ ఎన్ని ధార పోస్తే ఈనాటికి నేను ఆఫీసరునై కారెక్కి తిరుగుతున్నానో, పట్టుచీరలు కట్టుకొని నువ్వు కులుకుతున్నావో కొంచెం ఆలోచించు" అన్నాడు మధుసూదనరావు కొంచెం కోపంగా

కనకదుర్గ ముఖం ముడుచుకొంది

"ఊ! త్వరగా!"

మధుసూదనరావు ఎండ ప్రచండుడు మారు మాట్లాడకుండా నోట్లకట్ట చేతి కందించింది కనకదుర్గ

ఆరోజే సీతమ్మగారి కాశీ ప్రయాణం తెల్లారకట్ల నిద్రలేచి పూజా పునస్కారాలు ముగించుకొని, చిన్న ట్రంకులో బట్టలు, తది తర సామగ్రి సర్దుకొని రుద్రాక్షమాల తిప్పు కుంటూ వరండాలో ఓ మూల కూర్చుంది సీతమ్మ సీతమ్మగారికి ముగ్గురు కొడుకులు పెద్దకొడుకు మధుసూదనరావు సెంట్రల్ గవర్నమెంటాఫీసరుగా పనిచేస్తూ నెలకు నాలుగంకెల జీతం తెచ్చుకుంటున్నాడు రెండోవాడు నరసింహం స్టేట్ బ్యాంకిలో

కనుమలుగయ్యేంతవరకు వీధి గుమ్మం దగ్గర నిలబడి తర్వాత హాల్లో ఓ మూల చంద్ర శేఖరాష్టకం పఠిస్తూ జపమాల తిప్పుకుంటూ కూర్చుంది సీతమ్మ

నరసింహమూ, జానికమ్మా జట్కాలో ఒచ్చేరారు

"కాశీయాత్ర ఖర్చంతా బావగారిదే కాబోలు' అంది జానికమ్మ దోవలో

"ఆ! ఆ!" అన్నాడు నరసింహం

"బావగారు కనీసం ఐదొందలైనా యిస్తారనుకుంటాను మనం వందరూపాయ లిస్తే నామోషీగా ఉండదటండీ?" అంది జానకి లౌక్యాన్నీ వ్యంగ్యాన్నీ మిళితంచేస్తూ

"వెధవది సమయానికి డబ్బు చేతిలో లేదు నాలుగైదు రోజుల్లో సర్దుతానంటూ ఓ స్నేహితుడిదగ్గర అప్పు తెచ్చాను" అన్నాడు నరసింహం

మరో ఐదు నిమిషాల్లో జట్కా మధు

యలనోటు తల్లి చేతి కందించబోయాడు నరసింహం.

"మీ అన్నయ్య వెయ్యిరూపాయ లిచ్చాడురా! ఎందుకురా ఈ డబ్బంతా! ఏం చేసుకొంటాను?" అంది సీతమ్మ

"ఫర్వాలేదమ్మా! తీసుకో" బలవంత పెట్టాడు నరసింహం ట్రంకుపెట్టె తెరచి నోటును భద్రపరచుకొంది సీతమ్మ

సుబ్రహ్మణ్యం చొక్కా జేబు తడిమి చూసుకున్నాడు ఒక పది రూపాయలనోటు, చిల్లరడబ్బులు మాత్రం చేతికి తగిలినై సుబ్రహ్మణ్యం మనస్సు చివుక్కుమంది అవును తన అన్నయ్యలిద్దరూ ఆర్థికంగా పీలోటూ లేనివాళ్ళు తను ఎలిమెంటరీ స్కూలు టీచరు కన్నతల్లి కాశీ యాత్రకు వెళ్లుతూంటే కనీసం పాతిక రూపాయలైనా ఆమె చేతిలో పెట్టలేని అసమర్థుడు ఛీ!

సుబ్రహ్మణ్యం పెట్టుపట్టాడు గాఢంగా ఒక నిట్టూర్పు విడిచి నోటును కొంగున ముడి వేసుకుంది సీతమ్మ.

గడియారం పన్నెండున్నర కొట్టింది. కారు కదిలింది. సుబ్రహ్మణ్యం, సావిత్రి స్టేషను దాకా వెళ్లి సీతమ్మను సాగనంపారు.

రెండు వారాలు గడిచాయి.

ఆరోజు ఆదివారం. కాశీయాత్ర నుంచి సీతమ్మగారు తిరిగొచ్చేరోజు. ఆఫీసులకూ, స్కూళ్లకూ శెలవు కావడంవల్ల అన్నదమ్ము లందరూ సతీసమేతంగా మధుసూదనరావు గారింట్లో సమావేశమైనారు. సరిగ్గా సాయంత్రం నాలుగు గంటలకు సీతమ్మ యిల్లు చేరుకుంది అందరూ చుట్టుముట్టి ప్రశ్నల వర్షం కురిపించారు. కాశీ క్షేత్రాన్నీ, యాత్రా విశేషాలనూ వర్ణించి చెప్పి ట్రంకు పెట్టెలోంచి ఓ పెద్ద ప్యాకెట్టును బయటకు తీసింది సీతమ్మ

ప్యాకెట్టుకేసి అందరూ ఆత్రంగా చూశారు.

ప్యాకెట్టు ముడి మెల్లిగా విప్పి మూడు బెనారసు చీరలు బయటకు తీసి తలా ఒక్క చీర ముగ్గురు కోడళ్ల చేతి కందించింది సీతమ్మ. అన్నీ ఒకేచీరలు ఒకటేవెల ఎలాటి హెచ్చుతగ్గులూ లేవు.

"కోడళ్లకు బెనారసు చీరలు తెచ్చావు మరి మా మాటేమిటి?" అన్నాడు మధుసూధనరావు నవ్వుతూ

అందరూ గలగలా నవ్వారు.

"డబ్బు పైపై మిగలకుండా ఖర్చు పెట్టుకోమన్నావు గదట్రా యాత్ర ఖర్చు మూడొందలైంది మిగతా పైకంతో

హెడ్ క్యాషియరు మూడో కొడుకు సుబ్రహ్మణ్యం ఆ వూరిదగ్గర్లో ఓ చిన్న పల్లెటూర్లో స్కూలు టీచరుగా పని చేస్తున్నాడు

అంటు సీతమ్మగారికి ఎన్నాళ్లనుంచో కాశీ వెళ్లాలని సంకల్పం ఆ వీధిలో ముగ్గురు "ఈ సెలవుల్లో మేమంతా కాశీ వెళ్లాలనుకుంటున్నాం ఒకరికొకరు తోడుగా వుంటాం! మీరూ రండి" అంటూ ఆహ్వానిస్తే ప్రయాణానికి తయారై సిద్ధపడింది సీతమ్మ

"అమ్మా! యిదిగో డబ్బు" అంటూ పైకం తల్లి చేతిలో పెట్టాడు మధుసూదనరావు.

"ఎందుకురా ఇంత డబ్బు?" అంది సీతమ్మ నవ్వుతూ

"వెధవడబ్బు, పోనీమ్మా! దర్జాగా ఖర్చు పెట్టుకో. ఈ మొత్తంలో పైసైనా పరే మళ్లీ మిగిల్చి నా చేతికిస్తే నే నొప్పుకోను" అన్నాడు మధుసూదనరావు నవ్వుతూ.

సన్నగా నవ్వుకొని డబ్బు ట్రంకులో భద్రపరచుకొంది సీతమ్మ

"ఆఫీసులో అర్జంటు పనుందమ్మా! నేను వెళ్తున్నాను సరిగ్గా పన్నెండింటికి కారు పంపిస్తాను స్టేషను కందరూ కారులో వెళ్లండి" అంటూ రిస్టువాచి చూసుకున్నాడు మధుసూదనరావు

'నర్సిగాడూ, సుబ్బిగాడూ యింకా రాలేదుటా!' అంది సీతమ్మ ఆదుర్దాగా.

"ఆఫీసు కెళ్లాక బ్యాంకికి నేను ఫోను చేస్తాను సుబ్బిగాడూ, సావిత్రీ ఈ పాటికి బయల్దేరి వుంటారు మరేం ఖంగారుపడకు. ఆరోగ్యం జాగ్రత్త, కాశీ చేరుకోగానే కార్డు ముక్క వ్రాసెయ్" అంటూ కారెక్కి వెళ్లిపోయాడు మధుసూదనరావు. కారు



మాపరావు గారిల్లు చేరుకుంది అప్పటికే భోజనాది కార్యక్రమాలు పూర్తి చేసుకొని ప్రయాణానికి సిద్ధంగా కూర్చుంది సీతమ్మ

సీతమ్మ మూడో కుమారుడు సుబ్రహ్మణ్యం, కోడలు సావిత్రి కూడా వచ్చేశారు. వాకిట్లో కారు సిద్ధంగా వుంది.

"వందనమ్మా!" అంటూ వంద రూపా చీ! వెధవ బ్రతుకు అప్రయత్నంగా సుబ్రహ్మణ్యం కళ్లు చెమర్చినై. ఎవ్వరూ చూడకుండా కళ్లు తుడుచుకొని జేబులోంచి మాసిన పదిరూపాయల కాగితాన్ని బయటకు లాగి తల్లికివ్వబోయాడు సుబ్రహ్మణ్యం.

'పిచ్చివాడ! యింకా ఎందుకురా డబ్బు" అంటూ సీతమ్మ వారించబోయింది. కాని మూడు బెనారసు చీరలు పెట్టుకొచ్చాను. రేపు శ్రావణ శుక్రవారం నోములకు మీ భార్యలు బెనారసు చీరలు కట్టుకొని ఇంట్లో తిరుగుతుంటే చూడాలని ముచ్చటగా వుంది" అంది సీతమ్మ.

"మంచిపని చేశావమ్మా" అన్నాడు మధుసూదనరావు భార్య కళ్లలోకి చూస్తూ.

"మా యింటాయన వెయ్యి రూపాయలిచ్చాడు అందరికీ ఒకేరకం చీరలా! హు! యింటికి కాకుల్ని కొట్టి గద్దలకు వేసినట్టుంది డబ్బుఅంతా నాశనమైంది" అనుకుంది కనకదుర్గ, మనసులో బాధ ముఖంలో కనపడనీయకుండా.

"మావారు వంద రూపాయలిచ్చారు. ఆ మొత్తం మినహాయిస్తే సిల్కుచీర కింకా ఎంత చెల్లించాల్సి వుంటుందో" అనుకుంటూ లెక్కలు కట్టడం ప్రారంభించింది. రెండో కోడలు జానికమ్మ.

"బావగారిచ్చిన వెయ్యి రూపాయల్లో అత్తయ్య చీర తెచ్చింది పొమ్మ వాళ్లది. షోకు మనది. ఏ ముఖం పెట్టుకొని చీర కట్టుకోవటం కనకదుర్గ ఏమనుకుంటుందో ఏమో" అనుకుంటూ దీర్ఘాలోచనలో మునిగి పోయింది సావిత్రి కానీ సీతమ్మగారి కిలాంటి ఆలోచనలేవి పట్టలేదు శ్రావణ శుక్రవారం నాడు తలంటు పోసుకొని బెనారసు చీరలు కట్టుకొని తలనిండా మల్లెపూలు పెట్టుకొని ముగ్గురు కోడళ్లూ ఇంట్లో అటూ ఇటూ తిరుగుతున్న దృశ్యమే కళ్లముందు మెదిలింది. కోడళ్ల ముఖాలలో సంతోషరేఖల కోసం వెదుకుతూ అలాగే కూర్చుందామె ●